|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజిక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

16 ఆగస్టు 2026 ఆదివారం

శ్రావణ మాసం శుక్ల పక్షం

సంపుటి : 01 | సంచిక : 228 | www.tmedia.net.in | వెల : ₹2.00


## టీటీడీ పరిపాలనా భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- 38 మంది అధికారులు, 287 మంది ఉద్యోగలకు శ్రీ వారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలు
- ప్రతిభ కనబరిచిన 62 మంది విద్యార్థుల్లకు నగదు పురస్కారాలు
- ఆకట్టుకున్న దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు







**తిరుపతి, 2026 ఆగస్టు 15:** తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలో భారత స్వాతంత్ర్య వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇక్కడ పరేడ్ మైదానంలో టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించాదు. ఈ సందర్భంగా టీటీడీ భద్రతా సిబ్బంది చేసిన కవాతు ఆకట్టుకుంది. ఎటీవీఎస్‌వో శ్రీ జనార్ధన్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించాదు. అనంతరం టీటీడీ ఛైర్మన్ ఉద్యోగులను ఉద్దేశంచి ప్రసంగించారు.

ఆ తరువాత విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 38 మంది అధికారులు, 281 మంది ఉద్యోగలకు, స్విమ్స్‌లో 6 మంది, ఎస్‌విబిసీలో 6 మంది ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీ వారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. అదేవిధంగా ఉద్యోగుల పిల్లలకు సంబంధించిన ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన 33 మంది విద్యార్థులకు రూ. 4,116/-, 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 29 మంది విద్యార్థులకు రూ. 2,116/- నగదు బహుమతులు అందజేశారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు "ఏ దేశమేనినా ఎందు కాలిడినా....", "భవతు భారతే....", "అదివో అల్లదివో..." తదితర దేశభక్తి గీతాలకు చక్కటి నృత్యం ప్రదర్శించారు.

## 🙏 శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కధ



పూర్వం హిరణ్యకశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు. అతడు బ్రహ్మదేవుని గురించి ఘోరమైన తపస్సు చేసి, తనకు ఎవరూ మనిషి చేతగానీ, జంతువు చేతగానీ, పగలు గానీ, రాత్రి గానీ, ఇంట్లో గానీ, బయట గానీ మరణం సంభవించకూడదని వరం పొందాడు. ఆ వరం వల్ల హిరణ్యకశిపుడికి అహంకారం పెరిగిపోయింది. తానే దేవుడినని ప్రకటించి, అందరూ తననే పూజించాలని ఆజ్ఞాపించాడు.

అయితే అతని కుమారుడు ప్రహ్లాదుడు మాత్రం చిన్నప్పటి నుంచే శ్రీమహావిష్ణువుకు గొప్ప భక్తుడు. ఎన్ని విధాలుగా తన తండ్రి ప్రహ్లాదుడిని విష్ణుభక్తి నుంచి దూరం చేయాలని ప్రయత్నించినా, ప్రహ్లాదుడు మాత్రం "ఓం నమో నారాయణాయ" అంటూ విష్ణుని స్మరిస్తూనే ఉండేవాడు.

ఒకరోజు కోపంతో హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని పిలిచి— "నీ విష్ణువు ఎక్కడ ఉన్నాడు?" అని ప్రశ్నించాడు. ప్రహ్లాదుడు ప్రశాంతంగా, "నాన్నా! శ్రీమహావిష్ణువు ఎక్కడైనా ఉన్నాడు. ఈ స్తంభంలో కూడా ఉన్నాడు." అని చెప్పాడు.

అది విన్న హిరణ్యకశిపుడు కోపంతో ఒక స్తంభాన్ని తన గదతో కొట్టాడు. అప్పుడు ఆ స్తంభం నుంచి అద్భుతమైన రూపంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యక్షమయ్యాడు. ఆయన సగం మనిషి, సగం సింహం రూపంలో ఉన్నాడు. సంధ్యా సమయంలో, ఇంటి గడపపై, తన తొడలపై హిరణ్యకశిపుడిని ఉంచి, తన గోళ్లతో అతనని సంహరించాడు. ఇలా బ్రహ్మదేవుని వరంలోని ప్రతి షరతును పాటిస్తూనే, లోకానికి హిరణ్యకశిపుడి దుష్టత్వం నుంచి విముక్తి కలిగించాడు.

ప్రహ్లాదుడి భక్తికి సంతోషించిన నరసింహ స్వామి అతనని ఆశీర్వదించాడు. అనంతరం లక్ష్మీదేవి నరసింహ స్వామిని శాంతింపజేసింది. అందుకే భక్తులు ఆయనను శ్రీ లక్ష్మి నరసింహ స్వామిగా భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

### ☀ ఈ రోజు ప్రత్యేకత



ఆదివారం కావడంతో సూర్యారాధనకు విశిష్టమైన రోజు. ఉదయం సూర్యోదయ సమయంలో సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించి, ఆదిత్య హృదయం పారాయణం చేయడం శుభప్రదంగా భావిస్తారు. సూర్యారాధన వల్ల ఆరోగ్యం, శక్తి, ఆత్మవిశ్వాసం కలుగుతాయని ఆధ్యాత్మిక విశ్వాసం.

|| ఓం సూర్యాయ నమః ||

### నాలుగు ఆవులు – నీతి కధ



ఒక ఊరివివర పచ్చని మైదానంలో నాలుగు ఆవులు ఎంతో స్నేహంగా ఉండేవి. అవి ఎప్పుడూ కలిసి మేత మేసేవి. కలిసే తిరిగేవి. ఒకదానికి ఏదైనా ప్రమాదం వచ్చినా మిగతా మూడు ఆవులు వెంటనే దానికి సహాయం చేసేవి. ఇది గమనించిన ఒక నక్క, ఆ ఆవులను విడివిడిగా ఒక్కొక్కటిగా వేటాడాలని అనుకుంది. కానీ ఆ నాలుగు ఆవులు ఎప్పుడూ కలిసి ఉండటంతో నక్కకు వాటిని ఏమీ చేయలేకపోయింది. కొంతకాలానికి ఆ నక్క ఆ ఆవుల మధ్య గొడవలు వచ్చేలా చేసింది. దాంతో ఆ నాలుగు ఆవులు విడిపోయి, ఒక్కొక్కటి వేరువేరుగా మేత మేయడం ప్రారంభించాయి. అదే అదనుగా భావించిన నక్క ఒక్కొక్క ఆవును విడిగా వేటాడి చంపింది.

**నీతి:** 👉 ఐకమత్యమే బలం. కలిసి ఉంటే ఎలాంటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చు.

### పంచాంగం – 16 ఆగస్టు 2026, ఆదివారం

| | |
|---|---|
| తేది | 16-08-2026, ఆదివారం |
| మాసం | శ్రావణ మాసం |
| పక్షం | శుక్ల పక్షం |
| తిథి | చవితి సా. 04:52 వరకు తదుపరి పంచమి ప్రారంభం |
| నక్షత్రం | హస్త (మ. 03:50 వరకు) |
| యోగం | సిద్ధ / సాధ్యశుభ |
| సూర్యోదయం | 05:59 AM |
| సూర్యాస్తమయం | 06:41 PM |

#### అశుభ & శుభ సమయాలు

| | |
|---|---|
| రాహుకాలం | సా. 05:21 – 07:00 |
| వర్జ్యం | ఉ. 11:58 – మ. 01:36 |
| దుర్ముహూర్తం | సా. 04:50 – 05:41 |
| అమృత కాలం | రా. 09:44 – 11:22 |

#### రాశి ఫలం (సంక్షిప్తం)

తులా రాశి వారికి ద్వాదశ (12వ) చంద్రుడు. చంద్రుడు 4వ, 8వ మరియు 12వ ఇంటిలో సంచరిస్తున్నప్పుడు శుభ కార్యక్రమములు చేయటం నివారించండి.

### ఈ రోజు జ్ఞాపకాలు



- **1947** : భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజు.
- **1946** : 'డైరెక్ట్ యాక్షన్ డే' – భారత రాజకీయ చరిత్రలో ముఖ్యమైన రోజు.
- ప్రపంచంలో ఈ రోజు :
  - ఇండోనేషియా స్వాతంత్ర్య దినోత్సవం
  - పాకిస్తాన్ డె (క్రికెట్ డే)
  - పర్పుల్ హార్ట్ డే (USA)

దేశభక్తి మన గుండెలో... స్వాతంత్ర్యం మన గౌరవం...






RNI No. APTEL/2026/00000 | సంపాదకుడు : శనగపాటి మురళీ కృష్ణ (Independent Journalist)